## రేపు వరంగల్ ప్రెస్ క్లబ్‌లో 'మెగా హెల్త్ క్యాంపు'



2 లో


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 13 జులై, 2025 | పేజీలు : 06




# బాలికల ఆశాదీపం బాలసదనం

### జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాష షేక

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:**బాలికల ఆశాదీపం బాలసదనం అని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక అన్నారు. బాలికల సంరక్షణ వారి ఆనందం కోసం వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ బాలసదనంను సందర్శించి పరిశీలించారు. మహిళ శిశు సంక్షేమ, వికలాంగుల, వయో వృద్ధుల శాఖ నిర్వయిస్తున్న బాలసదనంలో 30 సీట్లు ఖాళీగా ఉండగా 25 మంది ఆశ్రమయం పొందుతున్నారన్నారు. వారందరు ఆక ఆశ్రయంలో ఉంటున్నట్లు కాకుండా ఇంట్లో ఉన్నట్లు ఫీల్ అయ్యేలా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. మంచి చదువు, ఆహ్లాద వాతావరణ, భోజనంతో ఆపటు బాలికల సంరక్షణ కోసం బాలసదనంలో సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేశామనానరు. గోడల మీద ఆకర్షనీయమైన పేయింట్ పనులు, మెరుగైన ఫ్లోరింగ్, ఇతర అత్యవసర వసతులతో బాలసదనం నవోశోభనను సంతరించుకుందన్నారు. జిల్లాకలు చెందిన అర్హులైన బాలికలు (తల్లిదండ్రులు లేని, నిరాదరణకు గురైన) ఇందులో వసతి పొందవచ్చునన్నారు. మెరుగైన భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు 5వ తరగతి పూర్తి చేసిన వెంటనే ఇక్కడి బాలికల్ని ఆరవ తరగతి నుండి కెజిబివిలో చేర్పించాలన్నారు. బాలికలకు ఉన్నత విద్య,ఉజ్వలభవిష్యత్తుకు ఒక బలమైన పునాది వేస్తుందన్నారు.

**ఆధునిక సౌకర్యాలతో కూడిన వసతులు: ఫ్లోరెన్స్**

ఇటీవల 6.50లక్షల రూపాయలతో ఆధునిక సౌకర్యాలు సమకూర్చడం జరిగిందని జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్ తెలిపారు. కలెక్టర్ చొరవతో ఇటవీల చేపట్టిన పనులు ఎంతో ఆహ్లాదాన్ని ఇస్తున్నాయని, రంగురంగుల గోడలు, పరిశుభ్రహైన ఫ్లోరింగ్, సురక్షితమైన, రక్షణ వాతావరణం ఉందన్నారు. బాలికల హక్కులు, చట్టాలు, బాల్య వివాహాల నివారణ, బాల కార్మిక వ్యవస్థపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల వారు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# మురికి కూపం మధ్య ఎస్‌సి హాస్టల్

హాస్టల్ విద్యార్థుల బతుకులు మారవా?
మానుకోట ఎస్‌సి హాస్టల్‌లో పాము కూసం
భయాందోళనలో విద్యార్థులు

2 లో



# బిసి రిజర్వేషన్లు అడ్డుకునే పార్టీలకు పుట్టగతులుండవ్

### మాది పేదల పార్టీ..మెదక్ అభివృద్ధి విషయంలో రాజీలేదు
### మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్
### కాంగ్రెస్ నేతల సంబురాలు

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :**తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి యే బిసి క్యాంపెనర్ అని,ఇచ్చిన మాట ప్రకారం కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ లు అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లను 42 శాతనికి పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మెదక్ జిల్లా కేంద్రం లోని రాందాస్ చౌరస్తా లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాసులు పేల్చి స్విట్లు పంచుకొని సంబురాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలోని బిసిలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గొప్ప వరం 42 శాతం రిజర్వేషన్లు అని వారు కొనియాడారు. బిసి రిజర్వేషన్లు అడ్డుకునే పార్టీలకు పుట్టగతులుండవని హెచ్చరించారు. ఇప్పటి వరకు చట్టసభల్లో మెట్లు ఎక్కని కులాల కోసమే బిసి రిజర్వేషన్లు పెంచుతున్నామన్నారు. ఇప్పటికే బిసి బిల్లు అమోధించి కేంద్రానికి పంపామని, దానికి ఆమోదం తెలిపి 9వ షెడ్యూల్ లో చేర్చాలని ప్రధానిని కొరామన్నారు. ఒకవేళ అందులో చేర్చడం ఆలస్యమయితే స్థానిక సంస్థల్లో పార్టీ పరంగా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రిజర్వేషన్ ల అంశం పార్టీలకు అతీతమైందని, దీనిపై రాజకీయాలు చేయొద్దని వారు విజ్ఞప్తి చేశారు. బిసి రిజర్వేషన్ ల కోసం చిత్తశుద్ధితో పని చేస్తుంటే బిఆర్ఎస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని, దేశానికి స్వా

తరువాయి 2లో



# నిరుపేదల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** నిరుపేదల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం వరంగల్ నగరంలోని 11, 29 డివిజన్లలో ఇందిరమ్మ ఇళ్లకు మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పదేళ్ల పేదలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందచేయలేదన్నారు. తమ ప్రభుత్వం ఇందిరమ్మ పాలన పేరిట అనేక సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ దేవరకొండ విజయలక్ష్మి , సురేందర్, కార్పోరేటర్ తోట వెంకటేశ్వర్లు, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, ఆర్‌ఐ విజయ్, వార్డు ఆఫీసర్ వేణు, భద్రకాళి దేవాలయ ధర్మకర్త, 29వ డివిజన్ అధ్యక్షుడు ఓరుగంటి పూర్ణచందర్, బొమ్మ మహేష్, సుభద్ర, స్థానిక డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళకు పోలీసుల ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీ దేవి పేట గ్రామానికి చెందిన నిరుపేద మహిళ ఎండి రజియా కుమారుడు మతి స్థిమితం లేక గత కొద్దిరోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ములుగు డిఎస్పి రవీందర్ స్థానిక ఎస్సై చల్ల రాజుతో కలిసి వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం రెండు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.

## ఎంఇఒపై ఆరోపణలు సరైనవి కాదు



**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల ఎంఈఓ పై కొందరు వ్యక్తులు చేస్తున్నా ఆరోపణలు సరైనవి కాదని,తెలంగాణ రికగ్నైటెడ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ మండల కమిటీ ఒక ప్రకటనలో అన్నారు. ఆ సంఘ బాధ్యులు చల్ల నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు తప్పులు చేస్తే చర్యలు తీసుకోవాలి అందులో మాకు ఎలాంటి అభ్యంతరం లేదు, కానీ కొందరు మొత్తం అన్ని ప్రైవేట్ పాఠశాలలు ఒకే మాదిరిగా చూడడం అనడం బాధాకరమని మా మనోభావాలు దెబ్బతింటున్నాయని ఆయన అన్నారు. అలాగే ఎంఈఓ ఏనాడు ప్రవేట్ పాఠశాలలతో ఎలాంటి లోపాయ కారిగా వ్యవహరించలేదని మేము ఏమైనా తప్పులు చేస్తే మాకు హెచ్చరిక చేశారే తప్ప మాతో ఎలాంటి లోపాయ కారీగా వ్యవహారా చేయలేదని ఎంఈఓ పై చేసిన ఆరోపణలు మేము ఖండిస్తున్నామని వారన్నారు. చల్ల యాకుబ్ రెడ్డి, శ్రీరాముల నాగేశ్వరరావు, గోపు ధమస్ రెడ్డి, మురళీకృష్ణ, అంజన్ రెడ్డి, పొట్లపల్లి సార (సుమన్,) తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో ఫొరెన్సిక్ వైద్యుల పాత్ర కీలకం

### తెలంగాణ ఫోరెన్సిక్ మెడిసిన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ లక్ష్మణ్ రావు



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్** : నేర నిరోధం లోగాని, విచారణలో గాని ఫోరెన్సిక్ నిపుణులు సమాజానికి ఎంతో సహాయకారిగా ఉండి వారి సేవలను అందిస్తారని తెలంగాణ ఫోరెన్సిక్ మెడిసిన్ జనరల్ సెక్రెటరీ, కాకతీయ వైద్య కళాశాల ఫోరెన్సిక్ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ లక్ష్మణరావు అన్నారు. కాకతీయ వైద్య కళా శాల ఎన్ఆర్ఐ భవనంలో రెండు రోజుల రాష్ట్ర స్థాయి సదస్సు ముగింపు ఆదివారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా ముగింపు ఉపన్యాసం చేస్తూ డాక్టర్ లక్ష్మణ్ రావు... నేరం జరిగిన ప్రదేశం లో ఆధారాల సేకరణ, నేర సంబదీకుల భౌతిక ఆధారాల సేకరణ, కోర్టుల్లో జరిగే విచారణ ప్రక్రియలో సహాయం అందించడం ద్వారా ఫోరెన్సిక్ వైద్యులు తమ సేవలను సమాజానికి అందిస్తారన్నారు. కొన్ని ప్రత్యేక సందర్భాలలో నేరాలను నిరోధించే ప్రక్రియలో కూడా ఈ నిపుణులు తమ సేవలను అందిస్తారని కొనియాడారు. రెండు రోజులపాటు జరిగిన చర్చ సమావేశాల ద్వారా నైపుణ్యాలను పెంచుకున్న వైద్యులు తమ సేవలను మరింతగా అందించాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుల్లో కేఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్య, ఫోరెన్సిక్ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ అభిజిత్ సుబేదా, ఉస్మానియా ఆస్పత్రి ఫోరెన్సిక్ వైద్య విభాగాధిపతి డాక్టర్ శ్రీధరాచారి, గాంధీ ఆస్పత్రి వైద్య విభాగాధిపతి డాక్టర్ కృపాసింగ్, మేజర్ డాక్టర్ నవీన్, కాకతీయ మెడికల్ కళాశాలతో సహా రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వచ్చిన ఫోరెన్సిక్ డాక్టర్లు పాల్గొన్నారు. అనంతరం ఫోరెన్సిక్ డాక్టర్ల జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించి పలు నిర్ణయాలు తీసుకున్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** పెండింగ్‌లో ఉన్న ఫీజు రియాంబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదలచేయాలని, ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి ఏఐఎఫ్ డిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు అన్నారు. నర్సంపేట పట్టణంలోని ఓంకార్ భవన్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న విద్యాసంస్థల్లో సమస్యలు పేరుకుపోయాయని, విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వం ఇప్పటికైనా సమస్యల సాధన కోసం కృషి చేయాలన్నారు. నిధులు విడుదల చేయకపోవడం మూలంగా విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలపై నిఘా పెంచి ఫీజుల నియంత్రణకు పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని, డివిజన్ కేంద్రంలోఉన్న ఎస్‌సి, ఎసిటి, బిసి, మైనారిటీ హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రధానమైన విద్యాశాఖకు మంత్రిని నియమించకపోవడం కూడా సిగ్గుచేటన్నారు. లేని యెడల తమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గర్ల్స్ కన్వీనర్ గణిపాక బిందు , జిల్లా కమిటీ సభ్యులు సాగర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బుద్దుని బోధనలు సమాజానికి అవసరం


### బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్ సుదర్శనం

**ప్రజాపక్షం/హనుమకొండ :** బుద్దుని బోదనలు సమాజానికి అవసరం అని బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు ఎన్ సుదర్శనం తెలిపారు. హనుమకొండ అంబేద్కర్ సెంటర్ లో గల గౌతమ బుద్ధుని విగ్రహ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్థిక అంతరాలు, సామాజిక వివక్షలు, అమానవీయ సంఘటనలు, అనైతిక ప్రవర్తనలతో కునారిల్లుతున్న వర్తమాన సమాజానికి గౌతమ బుద్ధుని బోధనల అవసరం ఎంతో ఉన్నదని అన్నారు. డాక్టర్ అంబేద్కర్ గురువు చిన్ననాడే గౌతమ బుద్ధుని జీవిత చరిత్రను బహుకరించగా అది చదివినది మొదలు ఐదు లక్షల మందితో బౌద్ధాన్ని స్వీకరించే వరకు బుద్ధుని జీవిత విశేషాలు, బౌద్ధ ధర్మసారం, దాని విశిష్టతను అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారు రూపొందించిన బుద్ధునితో నా ప్రయాణం పేరుతో నృత్య రూపక నాటకాన్ని 25 మంది నిష్ణాతులైన కళాకారులు ప్రదర్శిస్తున్నారని తెలిపారు. మాజీ డిఐజి సి ఆంజనేయ రెడ్డి, కేకే రాజా, బీఎస్ఎన్ మూర్తి,సిద్దోజి రావు, మల్లెపల్లి లక్ష్మయ్యల పర్యవేక్షణలో రూపొందించబడిన ఈ నాటకం ఉభయ తెలుగు రాష్ట్రాలలో జూలై 31 వరకు ప్రదర్శింపబడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో బిఎస్ఐ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొమ్మల అంబేద్కర్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు పరమళ్ళ కృష్ణస్వామి, ప్రధాన కార్యదర్శి పుండుర్తి సాంబయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జంగిలి వెంకటస్వామి, కోశాధికారి జువ్వాజి కిషన్, ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ మాజీఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు గద్దె నర్సయ్య, డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్, విజిలెన్స్ కమిటీ సభ్యులు సింగారపు రవి ప్రసాద్, భీమ్ మాల పొదుపు సహకార సంఘం ఉపాధ్యక్షులు మేదరి సారంగపాణి, కార్యదర్శి పడుగుల నర్సయ్య, కోశాధికారి మల్లం రాజ్ కుమార్, వరంగల్ జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు సింగార రవి ప్రసాద్, ఎం. పోచాలు,అంబేద్కర్ పాల్గొన్నారు.

## బాలాజీ టెక్నో స్కూల్‌లో ప్రపంచ కాగితపు సంచుల దినోత్సవం

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట మండలం లక్నేపల్లిలోని బాలాజీ టెక్నో స్కూల్లో ఎన్‌సిసి పదవ బెటాలియన్ ఆదేశాల మేరకు సోషల్ సర్వీస్ అండ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ లో భాగంగా ఎన్‌సిసి థర్డ్ ఆఫీసర్ ఎండి రియాజుద్దీన్ ఆధ్వర్యంలో ప్రపంచ కాగితపు సంచుల దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వాడకం తగ్గించాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా పాఠశాల ప్రిన్సిపాల్ పి.రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో భాగంగా కవర్లకు బదులు కాగితపు సంచులను వినియోగించుకోవాలని, ప్రకృతి పరిరక్షణలో భాగంగా తమ వంతు బాధ్యతను నెరవేర్చాలని, మనం వాడే ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు పర్యావరణానికి చాలా హానికరం. అంతేగాక నీరు, భూమి, వాయు కాలుష్యానికి దోహదకారిగా పని చేస్తాయని తెలిపారు. ఎన్‌సిసి థర్డ్ ఆఫీసర్ ఎండి రియాజుద్దీన్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వాడకం ఆపి పేపర్ బ్యాగులను వాడి పర్యావరణాన్ని కాపాడుతామని ఎన్‌సిసి క్యాడెట్లచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎన్‌సిసి క్యాడెట్లు ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్థాలను తెలుపుతూ ఆకట్టుకునేలా చార్టులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, నాగరాజు, రాజేష్, రవీందర్ రెడ్డి, భాగ్యలక్ష్మి , రాజేందర్, పూర్ణిమ, విజయ్, పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సన్నద్ధం కావాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు డాక్టర్ బండి రజనీకుమార్, హసన్‌పర్తి మండల స్థానిక సంస్థల ఎన్నికల ఇన్‌ఛార్జులు కందుకూరి చంద్రమోహన్, 2వ డివిజన్ కార్పోరేటర్ లావుడ్య రవినాయక్ అన్నారు. శనివారం హసన్‌పర్తి మండలం సీతానాగారంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం వారు మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి సంబంధించిన విషయాలు, పార్టీ బలోపేతం గురించి, అధికార పార్టీ విస్మరించిన అడ్డగోలు హామీల గురించి చర్చించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పారీటకి విధేయులుగా పార్టీ కష్ట కాలంలో పనిచేసిన నాయకులను జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచులుగా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మగాని వెంకటేశ్‌గౌడ్, బట్ట రాకేష్ యాదవ్, పెద్ది కరుణాకర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి, గ్రామాధ్యక్షుడు కొరబోయిన రవి, సంపత్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, గ్రామ ప్రధాన కార్యదర్శి, యూత్ అధ్యక్షుడు బోయిని సురేష్ యాదవ్, లక్మ్మారెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్‌లో మ్యాట్ ల్యాబ్ పెడగాజీ సదస్సు




**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** వరంగల్ కిట్స్ ఫ్యాకల్టీ నైపుణ్య అభివృద్ధి కోసం మ్యాట్ ల్యాబ్ పెడగాజీపై 5 రోజుల ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ప్రారంభోత్సవమ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అశోక్ రెడ్డి తెలిపారు. దీనిని 11 నుంచి 15 వరకు డీన్ అకాడమిక్ అఫైర్స్ కార్యాలయం నిర్వహిస్తుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన హైదరాబాద్ మ్యాట్ ల్యాబ్ నిపుణురాలు డాక్టర్ అర్చన పవార్ మాట్లాడుతూ.. ప్రస్తుత ఇంజినీరింగ్ విద్యలో మ్యాట్ ల్యాబ్ ప్రాముఖ్య, అనువర్తనలను వివరించారు. మ్యాట్ ల్యాబ్ అనేది ఉన్నత స్థాయి ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్, సాంకేతిక వేదిక. ఇది ప్రధానంగా సంఖ్య కంప్యూటింగ్ డేటా విశ్వేషణ, విజువలైజేషన్, ఆల్గోరితం అభివృద్ధి కోసం ఉపయోగపడుతుందన్నా. అంతేకాకుండా వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి లైవ్ ప్రాజెక్టు రూపకల్పన, వాడకంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కిట్స్ కళాశాల యాజమాన్యం మాజీ రాజ్యసభ ఎంపీ, కిట్స్ వరంగల్ ఛైర్మన్ కెప్టెన్ లక్ష్మీ కాంతరావు, కోశాధికారి నారాయణరెడ్డి, మాజీ హుస్నాబాద్ ఎమ్మెల్యే, కిట్స్ వరంగల్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్‌కుమార్, సంయుక్తంగా ఫిజికల్ సైన్సెస్, గణిత శాస్త్ర ఫ్యాకల్టీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మ్యాట్ ల్యాబ్ నిపుణురాలు చందన, డీన్ అకాడమిక్ అఫైర్స్, ప్రొఫెసర్ వేణుమాధవ్, వివిధ విభాగాల డీన్లు, విభాగాధిపతులు, ఎంఅండ్‌హెచ్ విభాగాధిపతి డాక్టర్ శివశంకర్, పీఎస్ విభాగాధిపతి డాక్టర్ రమేశ్‌బాబు, ప్రొఫెసర్ వెంకటేశ్, ప్రొఫెసర్ యూఎస్ బాలరాజ్, డాక్టర్ నాగార్జున రెడ్డి, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రభాకర చారి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్ సతీష్ చంద్ర, డాక్టర్ మధూకర్‌రెడ్డి, అధ్యాపకులుపాల్గొన్నారు.

## సేవాలాల్ గోర్ సేనా మండలాధ్యక్షుడిగా మురావత్ రాజు ఎన్నిక

**ప్రజాపక్షం /వేలేరు :**వేలేరు మండలకేంద్రంలోని మురావత్ రాజు నివాసంలో సేవాలాల్ గోర్ సేనా మండలకమిటి వ్యవస్థాపకుడు లీగల్ అడ్వైజర్ ఆంగోతు సంపత్ ఆద్వర్యంలో కమిటీని ఎన్నుకోడం జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్యఅథిధిగా మురావత్ శంకర్‌నాయక్ హాజరుకాగా కమిటీ అధ్యక్షుడుగా మురావత్ రాజు,కార్యదర్శిగా మాలోతు శ్రీకాంత్,ఉపఅధ్యక్షుడు మురావత్ భాస్కర్,ముఖ్య సలహాదారులు మురావత్ లక్ష్మణ్ నాయక్,కమిటీసభ్యులు మురావత్ అఖిల్,మురావత్ లింగన్న,రాజేశ్,నరెందర్, నాగరాజు,తిరుపతి,సంతోష్,మోహన్ లను ఎన్నుకున్నారు. రాజు మాట్లాడుతూ నాపై నమ్మకముతో సేవాలాల్ గోర్ సేనా మండల అధ్యక్షుడుగా ఎన్నుకున్నందుకు కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ గోర్ జాతిని ఐక్యం చేసి అభివృద్దికోసం కృషిచేస్తానని తెలిపారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు భరోసా లాంటిది



**ప్రజాపక్షం /హత్నూర:**కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో శనివారం నాడు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హత్నూర మండలానికి చెందిన లబ్దిదారులకు సిఎం రీలీప్ ఫండ్ చెక్కులను మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు అంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజవర్గ ఇన్చార్జీ అవుల రాజీ రెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మేన్ సుహాసీని రెడ్డిలు పంపిణి చేసారు. ఈ సందర్భంగా అంజనేయులు గౌడ్ మాట్లాడుతూ సీఎం రిలీప్ ఫండ్ నిరుపేదలకు భరోసా లాంటిదని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హత్నూర మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు కృష్ణ, హాకీమ్, విఠల్ రెడ్డి, ప్రభు రెడ్డి, సందీప్ కోలం ల వెంకటేష్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతసాగర్‌లో వైభవంగా బోనాలు



**ప్రజాపక్షం /కొండాపూర్:** మండల పరిధిలోని అనంతసాగర్ లో దుర్గమ్మ జాతర మహోత్సవం వైభవంగా సాగుతోంది. శనివారం ఆషాడ మాస ఉత్సవాల్లో భాగంగా గ్రామంలోని పోచమ్మ దుర్గమ్మ, మైసమ్మ, ఎల్లమ్మ, దేవాలయాలకు మహిళలు బోనాలతో శివసత్తుల ఊరేగింపులతో తరలి వెళ్లే నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. పద్మశాలీయులు భోనాలతో తరలి వెళ్లి అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు గ్రామస్థులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో తీవ్ర విషాదం

విద్యుత్ షాక్‌తో తండ్రి కొడుకులు మృతి



**ప్రజాపక్షం /కొండాపూర్:**కొండాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన చాకలి మాణయ్య కొడుకు వెంకటేశం తమ వ్యవసాయ బోరు పైపులు ఇంటిపైన పెడుతుండగా వారి ఇంటి ముందు నుండి వెళ్తున్న విద్యుత్ లైన్ వైర్లు ప్రమాదవశాత్తు పైపులు తగలి చాకలి మాణయ్య (45) ఆయన కుమారుడు వెంకటేశం (22) మృతి చెందారు. ఈ సంఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తండ్రి కొడుకుల మృతి పట్ల గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. గ్రామస్థులు ,యువకులు, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ శోకాప్త హృదాయాలతో అంతక్రియల్లో పాల్గొని మృతి చెందిన తండ్రి కొడుకులకు నివాళులు ఆర్పించారు.

# ఆలయాల వద్ద అన్నదానం సంతృప్తినిస్తుంది

పట్లోరి ఫౌండేషన్ చైర్మన్ ఎన్ఆర్ఐ పట్లోరి బాలకిషన్ రావు



**ప్రజాపక్షం/కౌడిపల్లి:**దైవ సన్నిధాలు, ఆలయాల వద్ద అన్న ప్రసాధన వితరణ చేస్తే సంతోషంతో పాటు మనసు ప్రశాంతత నెలకొంటుందని పట్లోరి ఫౌండేషన్ చైర్మన్ ఎన్ఆర్ఐ పట్లోరి బాలకిషన్ రావు అన్నారు. మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవిర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఉదయం పంచామృత అభిషేకం, చందనలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, కీర్తిశేషులు పట్లోరి అమృత భాయ్ జ్ఞాపకార్థం పట్లోరి ట్రస్ట్ ఫౌండేషన్ బాలకిషన్ రావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ హనుమాన్ ఆలయం వద్ద బండారి వెంకటేశం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు గణేష్ శర్మ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాటల పల్లకి 12 గంటలు పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/నిజాంపేట్:**తెలంగాణ ఉమ్మడి మెదక్ జిల్లా కళాకారులూ టిఎన్‌జిఒభవన్ లో 13 వ తేదీన నిర్వహించే పాటల పల్లకి 12 గంటలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరారు. నిజాంపేట మండలానికి సం౦బదించిన మెదక్ జిల్లా తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపు స్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వం లో సాంస్కృతిక సారథి లో 550 ఉద్యోగాలు ఇచ్చారు. అందులో 200 మందికి పైగా ఆట పాట రాని కళాకారులకు అసలు ఉద్యమానికి సంబంధం లేని వారికీ ఉద్యోగాలు ఇచ్చారు. రసమయి కి తెలిసిన వారికీ ఉద్యోగాలు ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం సాంస్కృతిక సారథి నీ ప్రక్షాళన చేయాలనీ కోరుతూ అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్స్ ముందు మెనిపెస్టోలో ఉద్యమ కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా అని మాట ఇవ్వడం జరిగింది. అందుకు ఇప్పుడు సాంస్కృతిక సారథిలో అర్హులైన కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి పాటల పల్లకి ద్వారా విన్నవించడానికి ఈ పాటల పల్లకి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా అర్హులైన ఉద్యమ కళాకారులకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పాటల పల్లకి కార్యక్రమాన్ని జిల్లాలున్న ప్రతి ఒక్క కళాకారులు నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, నిజాంపేట పట్టణ అధ్యక్షులు కొమ్మట బాబు, సత్యనారాయణ రెడ్డి, పంజా మహేందర్, నసీరుద్దీన్ , వై వెంకటేశం, గరుగుల శ్రీనివాస్, దేవేందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి..

ఎస్ఐ సౌజన్య



**ప్రజాపక్షం/బెజ్జంకి:**సైబర్ నేరాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఎస్ఐ బి.సౌజన్య అన్నారు.శనివారం మండల పరిధిలోని బేగంపేట గ్రామంలో గ్రామస్తులకు సైబర్ నేరాల వలన జరుగుతున్న మోసాలపై అవగాహన కల్పించారు.మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని మద్యం సేవించి వాహనాలను నడపరాదని,డ్రైవింగ్ లైసెన్సుతో పాటు సంబంధిత ధృవ పత్రాలను కలిగి ఉండాలని రోడ్డు భద్రత నియమాలను పాటించి వాహనాలను నడపాలని సూచించారు.యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని తెలిపారు .గ్రామంలో ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయిస్తే తక్షనమే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.సిసి కెమోరాలతో నేరాలను నియంత్రించవచ్చని వాటి ప్రముఖ్యతను గ్రామస్తులకు తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామస్తులు ఎలాంటి గొడవలకు తావివ్వకుండా ఉండాలని ఎవరైనా షరతులను ఉల్లంగిస్తే వారిపై చట్టపరమైనా చర్యలు తీసుకుంటామని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర దొంగల పట్టివేత..

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:**కరెటు ట్రాన్స్ఫార్మర్‌లను పగులగొట్టి అందులో ఉన్న కాపర్ వైరును దొంగలించిన అంతరాష్ట్ర దొంగలను కూకునూర్‌పల్లి పోలీసులు అరెస్టు చేసి జుడిషియల్ రిమాండ్‌కు తరలించగా మరో ముగ్గురు పరారీలో ఉన్నాట్లు శనివారం విలేకరుల సమావేశంలో పోలీస్ కమీషనర్ కేసుల వివరాలను వెల్లడించారు.కొండపాక మండల పరిధిలో ఉన్న కరెంట్ ట్రాన్స్ఫార్మర్ పగులగొట్టి అందులో ఉన్న కాపర్ వైరును దొంగలించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎఇఇచ్చిన పిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.గజ్వేల్ ఎసిపి నర్సింహులు ఆధ్వర్యంలో తోగుట సిఐ లతీఫ్,కూకునూర్‌పల్లి ఎస్ఐ శ్రీనివాస్,బేగంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి,సిబ్బంది , టెక్నాలజి,స్పెషల్ టీంల ద్వారా నిందితులను పట్టుకున్నారు.నిందితులు రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన మహమ్మద్ అజారుద్దీన్ (27) వృత్తి జెసిబి డ్రైవర్,మహమ్మద్ షాకీర్ (28) వృత్తిజెసిబి ఆపరేటర్‌లను అరెస్టు చేయగా తెలీమ్ ఖాన్,సలీమ్,అక్రమ్‌లు పరారీలో ఉన్నారు.నిందితుల వద్ద నుండి 272 కిలోల కాపర్ వైరు,రూ. 3,24,700 నగదు,మోటర్‌సైకిల్‌నుస్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన వంటేరు ప్రతాపరెడ్డి..



**ప్రజాపక్షం/మనోహరాబాద్:**మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామానికి చెందిన చింపుల బాలరాజు అనే వ్యక్తి కొంతకాలం క్రితం అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నారు. సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా, మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ శాసనసభ్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు సహకారంతో మంజూరైన 55 వేల రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి కూచారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాయిని ఉదయ్ రంజన్ గౌడ్‌తో కలిసి శనివారం వారి క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ ఒక వరంలా ఉపయోగపడుతుందని అన్నారు. చెక్కు మంజూరు చేయించిన వంటేరు ప్రతాప్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధ్యత కుటుంబ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం బిసి రిజర్వేషన్లకు ఆమోదం పట్ల కాంగ్రెస్ నేతల సంబరాలు

**ప్రజాపక్షం / హుస్నాబాద్:**తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరుగబోవు స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కలిపిస్తు తెలంగాణ ప్రభుత్వం శనివారం క్యాబినేట్ సమావేశంలో అమోదం తెలుపడం పట్ల కాంగ్రెస్ నేతలు శనివారం హుస్నాబాద్ పట్టణంలో అక్కన్నపేట చౌరస్తాలో ముఖ్య మంత్రి రెవంతు రెడ్డి ,బిసిమరియు రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడు తో పాటు మంత్రి మండలికి చిత్రపటాలకు పాలభిషేకం చేసి , టపాసులు పేల్చీ మీఠాయిలు పంచి పెట్టి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి, సహకార సంఘం చైర్మన్ బొల్లి శెట్టి శివయ్య, మండల పార్టీ అధ్యక్షుడు మార్కెట్ కమీటి చైర్మన్ బంక చందు, కాంగ్రేస్ పార్టీ నాయకులు చిత్తారి రవిందర్, ఎగ్గడి ఐలయ్య, మున్సినల్ మాజీ ఫ్లోర్‌లీడర్ చిత్తారి పద్మరవిందర్‌పటేల్, బిసిసంఘం నాయకుడు సత్యానారయణ, మహిళ నాయకురాలు రజిత, వెన్నరాజు, వీరన్నమైదం శెట్టి, నర్సగౌడు, యువజన నాయకులు రమేశ్ నాయక్, తేజా, తో పాటు నాయకులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్‌తోనే బిసిలకు రాజ్యాధికారం

**ప్రజాపక్షం/కొండపాక:**,బిసిలు రాజకీయ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు అన్నారు.వెలికట్ట క్రాస్ రోడ్డు వద్ద శనివారం విలేకరులతో మాట్లాడారు.రానున్న పంచాయతీ ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయింపుతో ,బిసిలు రాజకీయ అభివృద్ధి చెందుతారన్నారు.,బిసిలకు రాజకీయ అవకాశాలు కల్పించడంలో ,బిసిలు కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామని తెలిపారు.వైఎస్ నుండి మొదలుకుని ఇప్పటి ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి వరకు కాంగ్రెస్ పార్టీ ,బిసిలకు అండగా ఉంటుందని తెలిపారు.బిజెపి బిఆర్ఎస్ పార్టీలు ,బిసినినాదం ముసుగు,బిసిలకు అన్యాయం చేసిందని, కేవలం ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా ఒక ,బిసిబిడ్డను చేసిందని,,బిసి42 శాతం రిజర్వేషన్ కేటాయించడంలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్, ,బిసిమంత్రి పొన్నం ప్రభాకర్ లకు ధన్యవాదాలు తెలిపారు.

## జహీరాబాద్‌లో 13.68 లక్షల సిఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం //సంగారెడ్డి ప్రతినిధి:** వివిధ కారణాలతో అనారోగ్యానికి గురైన వారికి చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ అదుకుంటుందని కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ నేత డాక్టర్ ఎస్ ఉజ్వల రెడ్డి పేర్కొన్నారు. శనివారం జహీరాబాద్‌లో నియోజకవర్గానికి చెందిన 28 మందికి 13.68 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో అనారోగ్యానికి గురైన వారికి చికిత్స కోసం నిధులు మంజూరు చేస్తూ ఆదుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ముబిన్, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు పి.నర్సింహారెడ్డి, నాయకులు రాములు ,రాజశేఖర్ ,భీమయ్య తహారాబేగం, మల్లిఖార్జున్ రెడ్డి, నర్సింహరెడ్డి, ప్రతాప్ రెడ్డి ,జగదీశ్వర్‌రెడ్డి నథనియల్ హర్షవర్ధన్ రెడ్డి, అశ్విన్ పాటిల్ మల్లికార్జున్ అక్బర్, గోవర్ధన్ రెడ్డి, ఇమామ్, పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## హేమాచలంలో ఎస్పి శబరీష్ దంపతుల పూజలు

**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మి నృసింహ స్వామి చెంచలక్ష్మి ఆదిలక్ష్మి అమ్మవార్లను ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ హన్మకొండ కలెక్టర్ స్నేహాశబరిష్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ముందుగా అలయ సాంప్రదాయ ప్రకారం అలయ అర్చకులు స్వాగతం పలికారు. తరువాత గర్భలయంలో వారి పేరున అర్చన చేసి స్వామి వారి విశిష్టత చింతామణి జలపాతం దైత అమ్మవారు ఆలయం మహిమలు వివరించి ఆశీర్వచనం చేసి శేషావస్త్రాలు, తీర్థప్రసాదాలు జిల్లా ఎస్పీ కుటుంబ సభ్యులకు అందచేసారు. వీరి వెంట ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్, మంగపేట ఎస్ఐ టీవిఆర్ సూరి పోలీస్ సిబ్బంది అలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/రేగొండ:**ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలకు జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించడం జరిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మున్నూరు కాపు కుటుంబసభ్యుల అందరి సహకారంతో బాగిర్తిపేట లోని మున్నూరు కాపు కులానికి చెందిన తండ్రి కొడుకులు ( సూర లింగయ్య వారి కుమారుడు సుర రాజయ్య) కేవలం ఒక వారం వ్యవధిలో చనిపోవడం జరిగింది. భూపాలపల్లి జిల్లా మున్నూరు కాపు కుటుంబసభ్యుల అందరు సహకారంతో నిరుపేద కుటుంబానికి చెందిన వారికి 50 కేజీల బియ్యం మరియు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా మున్నూరు కాపు కుటుంబ సభ్యులు కొటం రవి పటేల్, గుమ్మడి ప్రదీప్ పటేల్, గందు రమేష్ పటేల్, అనంతుల సంపత్ పటేల్, సంకటి రవి పటేల్, కోసరి రాజు పటేల్, చల్ల సతీష్ పటేల్, బాగిర్తిపేట గ్రామ మున్నూరు కాపు కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లను పెంచాలి

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులు,వితంతువులు,వృద్ధులకు పెన్షన్ పెంచాలని ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు బెల్లం పెల్లి సురేష్ శనివారం ప్రకటనలో డిమాండ్ చేసారు.ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నెల 14వ తేదీన వికలాంగుల హక్కుల కోసం పోరాటంలో భాగంగా మండలకేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసామని సమావేశానికి వికలాంగుల కమిటీ జిల్లా అధ్యక్షుడు వంశి గౌడ్ రానున్నారని తెలిపారు.ఈ సమావేశానికి వికలాంగులువృద్ధులు,వితంతువులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.ఇందులో భాగంగా వికలాంగుల హక్కుల కోసం పోరాటానికి మండల కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

# ఎంసిఎచ్‌లో గర్భిణీలకు సంపూర్ణ వైద్య సేవలు

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:**మాతా శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు సంపూర్ణ వైద్య సేవలు అందుతున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం మెదక్ జిల్లా కేంద్రంలో మాతా శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా పరిశీలించారు. ఆసుపత్రిలో నవజాత శిశువుల ప్రత్యేక విభాగాన్ని కలెక్టర్ పరిశీలించారు. నవజాత శిశువులకు అందుతున్న వైద్య సేవలు గురించి సంబంధిత వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మెదక్ జిల్లా కేంద్రంలో మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో జూన్ మాసంలో మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో 350 ప్రసవాలు నిర్వహించామని, అంతేకాకుండా ఫ్యామిలీ ప్లానింగ్ సంబంధించి ఇప్పటివరకు 50 మేజర్ సర్జరీలు జరిగాయని అన్నారు. గత సంవత్సర కాలంలో సుమారు 150 నుండి 200 ప్రసవాలు జరిగేవని, ఇప్పుడు ఆ సంఖ్య ప్రతి నెల 300 నుండి 400 కు పెరిగిందన్నారు. ప్రతి పీహెచ్సీ పరిధి లోని గర్భిణులను ట్రాక్ చేస్తూ వారికి ఆశా,ఏ.ఎన్.ఎంలను అటాచ్ చేసి 102 వాహనాలు సన్నద్ధం చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు పెంచుతున్నామన్నారు. గర్భిణులకు అవసరమైన టిఫా స్కానింగ్, ఇతర పరీక్షలు చేస్తున్నామన్నారు. ఓపీ అధికంగా వస్తు న్న నేపథ్యంలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక రిసెప్షన్ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. గైనికల్ సేవలే కాకుండా మిగిలిన విభాగాలను సైతం ప్రభుత్వ ఆసుపత్రిలో బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆస్పత్రి సేవలను ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. కలెక్టర్ వెంట మాతా శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ సునీత, ఇతర డాక్టర్లు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** కాంగ్రెస్ పాలన తోనేబిసిలకు సామాజిక న్యాయం సాధ్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి, టపాసులు కలిసి, మిఠాయిలు తినిపించుకుని సంబురాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జిఎస్సార్ పాల్గొని సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు హర్షనీయమని, కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు. ఎన్నికల ప్రణాళికలో కామారెడ్డి డిక్లరేషన్ లో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ తెరమీదకు తీసుకోవచ్చామన్నారు. సిఎం రేవంత్ రెడ్డి కులగన చేపట్టి రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారంసిఎం మాట నిలుపుకున్నాడని,ఈసందర్భంగా ఎమ్మెల్యే సిఎం రేవంత్ రెడ్డి కి నియోజకవర్గాల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పట్టణ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, బిసి సంఘ నాయకులు, కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘ నాయకులు ఉన్నారు.

# జనగామ మున్సిపాలిటీలో 100 రోజుల యాక్షన్ ప్లాన్


**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:**జనగామ మున్సిపాలిటీలో 100 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రతిష్ఠాత్మకంగా అమలు అవుతుందని జనగామ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ వంద రోజుల యాక్షన్ ప్లాన్‌లో ఫ్రైడే డ్రైగా నిర్వయించడం జరుగుతుందన్నారు. ఇంటి ఆవరణలో పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీటి నిల్వలు ఉండకుండా చూడడం, గృహినిలు తగు జాగ్రత్తలు తీసుకోవడం, తడి చెత్త పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనంలో వేయించడం వంటివి చేస్తున్నామన్నారు. అంబేదర్ నగర్ ఏరియాలో రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి చెట్లను పిచ్చి మొక్కల్ని తొలగించడం జరిగిందని, వీవర్ కాలనీ ఏరియాలో చిన్న కాలువలపై ఉన్న చెట్లను తొలగిస్తూ అందులో ఉన్నటువంటి సిల్ట్ తొలగించామన్నారు. బస్టాండ్ ఏరియాలో ఉన్న పెద్ద కాలువలో డ్రైనేజ్ సిల్ట్ తీయడం, జరిగిందని, బతుకమ్మ కుంట లోని గడ్డి మొత్తం కొడవళ్లతోటి కోపించడం జరిగిందన్నారు. జనగామ పట్టణాన్ని శుభ్రంగా ఉంచడం కోసం పారిశుద్య కార్మికులు పనిచేస్తున్నారన్నారు. శనివారం జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ గోపయ్య, పులి శేఖర్, జవాన్లు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న..మాట తప్పని కాంగ్రెస్

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుట్ల తిరుపతి

**ప్రజాపక్షం/చిట్యాల:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని బీసీలకు 42 రిజర్వేషన్ అమలుచేసి బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వమని చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుట్ల తిరుపతి అన్నారు. చిట్యాల మండల కేంద్రం లోని ముఖ్య కూడలిలో శనివారం కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి శిరాభిషేకం కార్యక్రమానికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుట్ల తిరుపతి ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి,స్థానిక ఎమ్మెల్యే జివిస్ఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి తపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం గుట్ల తిరుపతి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన మాట తప్పకుండా కాంగ్రెస్ జాతీయ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనాని, ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికి సంక్షేమ ఫలాలు అందుతాయని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తుందని ప్రజలు దీనిని గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి పింగిలి జ్యోతి, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, జిల్లా నాయకులు చిలుకల రాయకొంరు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్, మండల కార్యదర్శి గడ్డం కొమురయ్య, బుర్ర శ్రీనివాస్ గౌడ్, దబ్బెట అనిల్, మటికె రవీందర్, చిలుముల రాజమౌళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పల్లాను పరమార్శించిన ఎర్రబెల్లి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:**జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరమార్శించారు. ఇటీవల తొండికి గాయమై ఇంటివద్ద రెస్ట్ తీసుకుంటున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డిని శనివారం ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే సుదీర్‌రెడ్డితో కలిసి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరమార్శించారు. హైదరాబాద్‌లోని పల్లా నివాసంలో పరమార్శించి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం కుదట పడే వరకు రెస్ట్ తీసుకుంటు బాగుంటుందని సలహా ఇచ్చారు.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు హర్షం

**ప్రజాపక్షం/గణపురం:**కాంగ్రెస్ ప్రభుత్వం క్యాబినెట్ లో స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 42 రిజర్వేషన్లు అమలు చేసేందుకు తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ శనివారం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియా గాంధీ ఆశీస్సులతో సామాజిక న్యాయం కోసం కృషి చేసిన ఏఐసిసిఅధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే బిసిరిజర్వేషన్లను అంశానికి ముందడుగువేసి అందరిని తట్టి లేపిన ఏఐసిసిఅగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, టిపిసిసిఅధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బిసి సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, మంత్రి వర్గ బృందానికి భూపాలపల్లి అభివృద్ధి ప్రదాత భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం మండల అధ్యక్షుడు మేడిపల్లి రాజు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, మాజీ ఎంపిపి కావాటి రవి, మలహలరావు, మామిళ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ కోఆప్షన్ చోటేమియా, భువన సుందర్, బత్తిని శివ శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/గణపురం:**గణపురం మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ తెలంగాణ డాక్టర్ రవీంద్రా నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీంద్ర నాయక్ ను భూపాలపల్లి జిల్లా టిఎన్‌జిఒఅధ్యక్షుడు బూరుగు రవి ఘనంగా స్వాగతం పలికి సన్మానించినారు. రాష్ట్రంలో ఉన్న హెల్త్ అసిస్టెంట్ అందరినీ మరియు ఫార్మసిస్టులను ల్యాబ్ టెక్నీషియన్లను రెగ్యులర్ అయిన వారందరినీ సర్వీస్ రెగ్యులరైజేషన్ గురించి, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని, సకాలంలో జీతాలు ఇవ్వాలని వారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గౌరవ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ఆఫ్ తెలంగాణ తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో అన్ని విభాగాల్లో తిరిగి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ల్యాబ్ లో జరిగే పరీక్షలు, ఫార్మసి లో అన్ని మందులు గురించి అడిగినారు. సీజన్ మొదలైంది కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆసుపత్రిలో సిబ్బంది గురించి కూడా అడిగినారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శ్రీదేవి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డా॥ సందీప్, డాక్టర్ ప్రమోద్ కుమార్, డిపిఒ చిరంజీవి, డీడియం మధు, భాష్యం, సబ్ యూనిట్ ఆఫీసర్ రమేష్, భూపాలపల్లి జిల్లా టిఎన్‌జిఒఅధ్యక్షుడు బూరుగు రవి, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి దశరథ రామారావు, మురళీధర్ రెడ్డి, టి.సత్యనారాయణ, జమాలుద్దీన్, హెల్త్ అసిస్టెంట్లు కాపర్తి రాజు, పరమేశ్వర్, గోపి సుధీర్, సతీష్, వేణు, ల్యాబ్ టెక్నీషియన్ రజిత, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జా చేసి వెంచర్ ఏర్పాటు

**ప్రజాపక్షం /కొండాపూర్ :**మండల పరిధిలోని మునిదేవునిపల్లి గ్రామంలో అనుమతులు లేకుండానే ఓనిర్మాణ సంస్థ అభివృద్ధి పనులు చేపడుతున్నది. సర్వే నెంబర్లు 194,196,16,92 లలో గెజెట్ కమ్యూనిటీ గత ప్రవారీ నిర్మాణం పనులు రోడ్ల అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ఈ భూమిల్లో పలు ప్రభుత్వ నియమాలు ఉల్లంఘిస్తూ అక్రమంగా మునిదేవునిపల్లి సర్వే నెంబర్ 92 లో ప్రభుత్వ భూమిలో నుండి రాత్రి టిప్పర్ల ద్వారా వెంచర్‌లో ఉన్న రోడ్ల నిర్మాణం కొరకు అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్నారు. పెద్దగుట్ట కింద ఉన్న పెద్ద వాగును కబ్జా చేసి అందులో ప్రహరీ గోడ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. మన్సాన్ పల్లి గ్రామం నుండి పెద్దవాగులోకి నాలా సంవత్సరం క్రితం 12 ఫీట్లు ఉండగా ప్రస్తుతం దాన్ని పూడిచి మూడు ఫీట్లుగా మార్చారు. ఇరిగేషన్ అధికారులకు ఆధారాలతో సహా సమాచారం ఇచ్చినప్పటికీ ఎందుకు మౌనంగా ఉన్నారో తెలియని పరిస్థితి ప్రభుత్వ భూమి సర్వే 92 లో భారీ ప్రహరీ గోడ నిర్మించారు. నాళాల కబ్జా నీటిట్యాంకుల నిర్మాణం మొదలైన పనులు చేపడుతున్నారు. గ్రామ పరిధిలోని రైతుల పొలాలకు వెళ్లే మార్గాలను కూడా మూసివేయడం వల్ల స్థానిక రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వెంచరకు సంబంధించిఫైనల్ లేఔట్ అనుమతి రాకముందే ఆకర్షణీయంగా రంగురంగుల బ్రోచర్లు ముద్రించి రోడ్లపై పాంప్లేట్లు పెట్టుకొని ప్లాట్లు అమ్మే ప్రయత్నాలు ప్రారంభించారు. అధికార అనుమతులు లేకుండా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.

**జిల్లా అధికారులు హెచ్చరించిన ఆగని అక్ర-మాలు:**గతంలో ఇలాంటి అక్రమ ప్రవారీ గోడ నిర్మానాలపై అధికారులు కూల్చి వేత్తలు జరిపి మళ్లీ అక్రమాలకు పాల్పడితే తగు చర్యలు తీసుకుంటామని పంచాయతీ జిల్లా అధికారి డిఎల్‌పిఓ అనిత హెచ్చరించారు. అనుమతుల కోసం పోన్ చేస్తే పోన్ ఎత్తని మునిదేవునిపల్లి పంచాయతీ కార్యదర్శి

**తహసీల్దార్ వివరణ:** ప్రభుత్వ భూమి కబ్జా చేసిన ప్రభుత్వ భూముల్లో నుండి అక్రమంగా మట్టి తరలించిన తగు చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు నష్టం కలిగించే ఈ విధమైన అక్రమ ప్రాజెక్టులపై మండల అధికారులతో పాటు జిల్లా అధికారులు వెంటనే విచారణ జరిపి పనులను నిలిపివేయాలని స్థానికులు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బాల్యమిత్రులు

**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలో తిమ్మంపేట గ్రామంలో పది రోజుల క్రితం అనారోగ్య కారణంగా చిలకమర్రి వేణు మృతి చెందిన విషయం తెలుసుకున్న బాల్యమిత్రులు తన స్నేహితుని కుటుంబానికి తమ వంతు ఏమైనా సహాయం చేయాలి అని అనుకున్నారు. స్నేహమంటే బ్రతికుండగా చట్ట పట్ట లేసుకొని తిరుగడం కాదు స్నేహితులు మరణించిన తర్వాత కూడా తన కుటుంబానికి అండగా ఉండాలని నిర్ణయించుకున్న బాల్యమిత్రులు తమ తో పాటు చదువుకున్న మిత్రులందరిని కలుపుకొని మృతి చెందిన వేణు కుటుంబ సభ్యులకు 20 వేల రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించారు. భవిష్యత్తులో కూడా తమ, స్నేహితుని కుటుంబానికి ఏ విషయంలో ఎలాంటి సహకారం కావాలన్నా చేయడానికి మేము సిద్ధంగా ఉన్నారని వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో బాల్య స్నేహితులు యగ్గడి అర్జున్, గంట దేగరాజు, కన్నం సంపత్, దామా శ్రీను, చిలకమర్రి శివ, సరిత, సురేందర్, మాధవి, మీసా ప్రవీణ్, నవీన్, సతీష్, రజిత, ప్రకాష్ పీ సరిత తదితరులు పాల్గొన్నారు.

# కోటి హనుమాన్ చాలిసా పారాయణ సంకల్పం సిద్ధించాలి

## మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** మనిషికి దైవస్మరణ ,గురుపూజలో ఉన్న సంతృప్తి ఆనందం ఎందులో ఉండదని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. సిద్ధిపేటలో ఏ కార్యక్రమం అయిన సిద్ధిస్తుందన్నారు. కోటి హనుమాన్ చాలిసా పారాయణం సంకల్పం సిద్ధించాలన్నారు. కారణ జన్ముదు దుర్గాప్రసాద్ స్వామిజీ అన్నారు. ఎందుకన్ననంటే కొంత మంది కొన్ని సాధించేందుకు జన్మిస్తారని. అలాంటి వారిని కారణ జన్ములంటారన్నారు. శనివారం బైరి అంజయ్య గార్డేన్‌లో హనమాన్ పీఠాధిపతి శ్రీదుర్గా ప్రసాద్ స్వామీజీ గురు పూజోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. హనుమాన్ భక్తుల రూపంలో హనుమంతున్ని విశ్వవ్యాప్తం చేయటానికి ఆయన జన్మించారన్నారు. దుర్గాప్రసాద్ చేస్తున్న సేవలో సిద్దిపేట ప్రాంతానికి ప్రాధాన్యత ఇవ్వటం మనందరికి గర్వకారణమన్నారు.

**బంగారుమైసమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలి; హరీష్‌రావు**

బంగారుమైసమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట కెసిఆర్ నగర్ డబుల్ బెడ్‌రూం కాలనీ బంగారుమైసమ్మబోనాల ఉత్సవాల్లో మాజీ మంత్రి హరీష్‌రావు పాల్గొని మాట్లాడారు. సిద్దిపేట డబుల్ బెడ్‌రూం ఇండ్లు దేశానికి ఆదర్శమన్నారు. తన స్వంత ఇల్లు కట్టుకుంటే ఎంత శ్రద్ద వహిస్తారో అలాగే కెసిఆర్ నగర్ డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి అంతే శ్రద్ధ వహించానన్నారు. వందకు పైగాసార్లు ఇక్కడకు వచ్చి ప్రతి ఇండ్లు ఏలా ఉండాలో చెప్పి పేదింటి కలను నేరవేర్చినట్లు తెలిపారు. ప్రతి ఇంటి ముందు చెత్త,ప్లాస్టిక్ వాడవద్దనిసూచించారు. బంగారుమైసమ్మ బోనాలు అద్భుతంగా నిర్వహించారని నిర్వాహకులను అభినందించారు.

# పోక్స్ అత్యాచార కేసులలో బాధిత మహిళలకు సత్వర న్యాయం

## ఉమెన్ సేఫ్టీ వింగ్ చేతన

**ప్రజాపక్షం //సంగారెడ్డి ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా భరోసా కేంద్రాన్ని ఉమెన్స్ సేఫ్టీ వింగ్ ఎస్పీ చేతన్ సందర్శించారు. ఈ సందర్భంగా చేతన భరోసా సెంటర్ రికార్డులను తనిఖీ చేశారు. ప్రతి రికార్డును ఆన్లైన్ చేయాలని సూచించారు. భరోసా సెంటర్‌కు వచ్చిన బాధ్యత మహిళలకు అన్ని రకాల సేవలు ఒక గొడుగు కిందికి అందించే విధంగా చూడాలని భరోసా సిబ్బందికి సూచించారు. జిల్లా పోలీసు శాఖ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖలో తదితర శాఖల సమన్వయంతో భాదిత మహిళలకు సత్వర న్యాయం జరిగే విధంగా మెడికో లీగల్ సేవలు అన్ని భరోసా సెంటర్లో నిర్వహించే విధంగా చూడాలని అన్నారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ పోక్సో అత్యాచార కేసులలో భాదితులకు హక్కున చేర్చుకొని వారిలో దైర్యాన్ని నింపి వారి సమస్యకు సత్వర పరిష్కారం దిశగా అన్ని రకాల సేవలను భరోసా సెంటర్ నందు అందించాలన్నారు. డ్యూటీ పరంగా ఏలాంటి సమస్యలున్న మా దృష్టికి తీసుకురావాలని ఒక్కొక్క విభాగానికి చెందిన సిబ్బంది అందిస్తున్న సేవలను వివరంగా అడిగి తెలుసుకొని తగు సలహాలు సూచనలు చేశారు. షీటీమ్ బృందాలు వివిద స్కూల్స్ కళాశాలల వద్ద విద్యార్థుల భద్రతకై నిరంతరం గస్తీ కాస్తూ అకతాయిల ఆగడాలకు చెక్ పెట్టాలని అన్నారు. ఈ విజిటింగ్ భరోసా నోడల్ అధికారి సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీ ఈ సంజీవరావు ఇన్స్పెక్టర్ రామానాయుడు భరోసా సెంటర్ షీటీమ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఉపాధిలో అవినీతికి పాల్పడితే సహించేది లేదు

**ప్రజాపక్షం/గణపురం:**మండలం లోని ఉపాధి హామీ పనుల్లో అవినీతికి పాల్పడితే సహించేది లేదని డిఆర్‌డి ఓపిడి, బాలకృష్ణ హెచ్చరించారు. 202425 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉపాధిహామీ పనులపై శనివారం ఎంపీడీవో భాస్కర్ అధ్యకతన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 17వ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. గణపురం మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో జరిగిన రూ.3 కోట్ల 81లక్షల పనులకు సంబంధించి వారం రోజులుగా తనిఖీ బృందాలు గ్రామాల్లో పరిశీలించి తయారుచేసిన నివేదికలపై జిల్లా విజిలెన్స్ అధికారి రుబీనా, క్వాలిటీ కంట్రోల్ అధికారి థరమ్ సింగ్ తో కలిసి సమీక్ష జరిపారు. జాబ్ కార్డులు ఉన్న వారందరికీ పని కల్పించకపోవడం, మస్టర్ల నమోదులో వ్యత్యాసాలు, మొక్కల సంరక్షణ చర్యలు చేపట్టకపోవడం, రికార్డులు సక్రమంగా లేకపోవడం వంటి పలు అంశాలు తనిఖీ బృందాలు ప్రజావేదిక ముందుంచాయి. ఈ విషయంపై పీడీ బాలకృష్ణ మాట్లాడుతూ జాబ్ కార్డులు ఉన్న వారందరికీ పని కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అవసరమైతే అదనంగా పనులు గుర్తించి అనుమతులు పొందాలన్నారు. చేసిన పనికి సంబంధించిన కూలీల సమక్షంలో కొలతల నమోదు చేయాలన్నారు. రికార్డులు సక్రమంగా లేకుంటే సంబంధిత శాఖ సిబ్బంది, అధికారులు ఇంటికి వెళ్లాల్సి వస్తుందన్నారు. జరిగిన పనులను చూసి గుర్తించి రికార్డులు నమోదు చేయాలని, అలా కాకుండా రికార్డులు నమోదు అయితే దానికి సంబంధించిన శాఖ అధికారులదే బాధ్యత అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ల పనితీరు సక్రమంగా లేకపోతే వారిని తొలగించే అధికారం కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పీ రంజిత్ కుమార్, ఏపీవో రాజు, జిల్లా అంబుడ్స్ మెన్స్ రమేష్, శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రైతులకు మెరుగైన సేవలు అందించాలి



**ప్రజాపక్షం/మంగపేట:**గిట్టుబాటు ధర లేక నష్టాల ఊబిలో కూరుకుపోయిన మిర్చి రైతులకు మెరుగైన సేవలు అందించాలని ఇందుకోసం జాతీయ సుగంధ ద్రవ్యాల అభివృద్ధి సంస్థ స్పైసెస్ బోర్డు నుండి వివిధ పథకాల కింద నిధులు మంజూరు చేయాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి వరంగల్ రీజనల్ స్పైసెస్ బోర్డు సహాయ సంచాలకులు జ్యోతిష్ ని కోరారు. శనివారం ఆయన వరంగల్ స్పైసెస్ బోర్డు ప్రాంతీయ కార్యాలయంలో ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏడి జ్యోతిస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుగంధ శ్రీ పథకాన్ని అమలు చేయాలని, క్యూజిబిసి పథకం ద్వారా రైతు ఉత్పత్తి సంఘాలకు అవసరమైన యంత్ర పరికరాలను అందించాలని విజ్ఞప్తి చేశారు. త్వరలో స్పైసెస్ బోర్డ్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర మంత్రి సీతక్క ప్రత్యేక ఆహ్వానితులుగా ములుగు జిల్లాలో ప్రత్యేక రైతు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సాంబశివరెడ్డి సూచించారు. రైతు సేవా కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, ఇందుకు అవసరమైన కార్యాచరణ సిద్ధం చేయాలని కోరారు. సమస్యలు విన్న ఏడి జ్యోతిష్ ఉన్నతాధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా వివిధ పథకాల అమలుకు శ్రీకారం చుడదామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ గాది లింగప్ప, కార్యాలయ సిబ్బంది వెంకట్, సాగర్, రాజన్న, వికాస్ అగ్రి ఫౌండేషన్ వైస్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# మాట తప్పే అలవాటు మడిమ తిప్పే అలవాటు కాంగ్రెస్‌కు లేదు

## మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మైల జయరామ్ రెడ్డి



**ప్రజాపక్షం/మంగపేట:**మంగపేట మండల కేంద్రంలోని వైస్సార్ విగ్రహం వద్ద బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన పాలాభిషేకం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి విచ్చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి రాష్ట్ర మంత్రులు ధనసరి అనసూయ సీతక్క, పొన్నం ప్రభాకర్, కొండ సురేఖమ్మ ల చిత్ర పతలకు పాలాభిషేకం చేసి భాణా సంచ కాల్చారు. ఈ కార్యక్రమ అనంతరం అయన మాట్లాడుతూ, ఎన్నికల్లో భాగంగా కామారెడ్డి నియోజకవర్గం లో బీసీ డిక్లరేషన్ బీసీలకు కచ్చితంగా 42 శాతం అమలు చేస్తాం అని ఇచ్చిన హామీ కీ కట్టుబడి రాష్ట్ర ప్రభుత్వం దేశం లోనే ఎక్కడ జరగని విధంగా కుల ఘనన చేసి మేమెంతో మాకంత అనే విధంగా తెలంగాణ క్యాబినెట్ సమావేశం లో రానున్న స్థానిక సంస్థ ల ఎన్నికలలో 42 రిజర్వేషన్ లతో ముందుకు వెళ్తాము అని రాష్ట్ర మంత్రి మండలి లో నిర్ణయం తెలిపడంతో మాట ఇస్తే కచ్చితంగా ఇచ్చిన మాట పైన నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మరొామారు రుజువు చేసిన క్యాబినెట్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో దశదిన కర్మలకు హాజరైన బడే నాగజ్యోతి

**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలో తిమ్మంపేట గ్రామానికి చెందిన చిలకమర్రి వేణు ఇటీవలే మృతి చెందగా శనివారం వారి స్వగృహంలో జరిగిన దశదినకర్మలకు హాజరై చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే మల్లూర్ మొట్లగూడెం గ్రామానీకి చెందిన అరెల్లి వెంకటయ్య ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి వీరి వెంట మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్,జిల్లా సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, జగదీష్, ఏటూరునాగారం మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ చిలకమర్రి రాజేందర్ చిట్టీమల్ల సమ్మయ్య, నూతిలకంటి ముకుందం, చల్లగురుగుల తిరుపతి, పూజారి శ్రీను దంతానపల్లి నరేందర్ గ్రామ కమిటీ అధ్యక్షులు యాగ్గడి అర్జున్ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి పాల్గొన్నారు.